| | | | |
|---|---|---|---|
| Publication: | **Nemasthe Telangana** | Edition: | **Hyderabad** |
| Published Date: | **01 Aug 2015** | Page No.: | **18** |
| Headline: | **Should prepare with planning for competitive exams** | Display: | **1/1** |

# పోటీ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో సిద్ధం కావాలి

**తెలంగాణ ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్**

**నాంపల్లి, జూలై 31 :** క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, విద్యార్థులు పోటీ పరీక్షలకు ఓ ప్రణాళికతో సిద్ధం కావాలని తెలంగాణ ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ సూచించారు. జాతీయ స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహిస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ.. శుక్రవారం కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో నగర విద్యార్థులకు టీసీఎస్ ఐటీ క్విజ్-2015 పోటీలు నిర్వహించింది. సుమారు 80 పాఠశాలలకు చెందిన 467 టీంలు ఈ క్విజ్ కాంటెస్ట్‌లో పాల్గొని ప్రతిభ చాటాయి. ఎస్ఆర్‌నగర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన సిద్ధార్థ బి.రావు, ఉపమన్య దత్త విన్నరప్‌గా నిలిచారు. ఈసీఐఎల్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ప్రియాంచ్ సీదెళ్ల, ఆకాష్ దీప్స్ రన్నరప్‌గా నిలిచారు. ముఖ్య అతిథిగా జయేష్‌రంజన్ విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ప్రపంచంలో పోటీతత్వం బాగా పెరిగిందన్నారు. అందుకనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్ జీఎం రాజన్న తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీలకు హాజరైన వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు




విజేతలకు బహుమతులు అందజేస్తున్న జయేష్‌రంజన్